క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి పాటుపడాలి

జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పాటుపడాలని పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్‌గౌడ్ కోరారు. మండలంలోని కూనూర్, ఉప్పుగల్లు, రఘునాథ్‌పల్లి, తిమ్మంపేట, లక్ష్మీనాయక్‌తండా గ్రామాల్లో పార్టీ బూత్ కమిటీలను బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నాయకులు ఇల్లందుల మహేష్, పోతోజు ఎల్లాచారి, మూల మహేష్, తీగారపు బుచ్చయ్య, అన్నెపు రమేష్, ఇల్లందుల సారయ్య, భూక్య సంతోష్, అబ్బరబోయిన యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

బచ్చన్నపేట: మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ధాన్యం కొనుగోళ్లు ముగిశాయని ఐకేపీ సీసీ సందుల నర్సింహులు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన వెయ్యి బస్తాల ధాన్యాన్ని లారీ, డీసీఎం తెప్పించి మిల్లులకు తరలించామన్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు కూడా జమ కానున్నాయని చెప్పారు. కేంద్రం నిర్వాహకులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

యూనిఫామ్‌ల పంపిణీ



దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని బీఆర్‌ఎస్ మండల నాయకుడు, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఎరువ రఫేల్, రాణిరెడ్డి దంపతులు బుధవారం దళిత డప్పుకళాకారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులు తమ నైపుణ్య ప్రదర్శనలతో ఉపాధి పొందాలని సూచించారు. డప్పుకళాకారుల ప్రతినిధులు వంగూరి వెంకన్న, భాషిపాక ఉప్పలయ్య, అశోక్, నవీన్, పడమటింటి సతీష్ కుమార్, భువనగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



దేవరుప్పుల: మండలంలోని కడవెండికి చెందిన మారుసాని మల్లమ్మ మృతి చెందగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, పంతం అచ్చయ్య, తాటిపెల్లి మహేష్, లీనారెడ్డి, సుధాకర్, రఫేల్‌రెడ్డి, పడమటింటి భిక్షపతి, మజార్, షఫీ, నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బెంచీల ఏర్పాటు

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురంలో మృతి చెందిన వంగాల చిరంజీవి జ్ఞాపకార్థం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కూడలిలో స్థానిక ప్రజలు, పరిసరాల గిరిజన తండాల ప్రయాణికుల సౌకర్యార్థం బుధవారం బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలతో మమేకంగా ఉంటూ గ్రామాభివృద్ధి కోసం తపించే చిరంజీవి ఆశయ సాధన కోసం సమాజహితం కోరే సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.



జనగామ: బిలీవర్స్ ఈస్టర్న్ చర్చిలో..



జనగామ: ఉండ్రం ఆఫీస్ చర్చిలో జరిగిన వేడుకల్లో ట్రెయినీ ఐపీఎస్ ఆఫీసర్ మునన్ భట్, సీఐ దామోదర్‌రెడ్డి



లింగాలఘణపురం: నెల్లుట్ల చర్చిలో..



కొడకండ్ల: సీఎస్‌ఐ చర్చిలో..

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబురాలు

యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శాంతిదూత యేసు ప్రభువు బోధనలు మానవాళికి ఆచరణీయమని ఫాదర్లు, పాస్టర్లు తెలిపారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేశారు. అన్ని మండలాల్లో క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: సముద్రాలలో జరిగిన వేడుకల్లో బిషప్ ఉదుముల బాల



చిల్పూరు: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



బచ్చన్నపేటలో..



శాంతా క్లాజ్ వేషధారణలో చిన్నారి



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్ చర్చిలో..



జనగామ: ఎల్లంలలో..



జనగామ: శామీర్‌పేట బాప్టిస్ట్ చర్చిలో..



జనగామ: క్యాథలిక్ చర్చిలో..



బచ్చన్నపేట: కట్కూరులో..



నర్మెట: అనాథ ఆశ్రమంలో..



దేవరుప్పుల: కడవెండి హోలీఫైర్ చర్చిలో..



జనగామ: బెతెస్ట బాప్టిస్ట్ చర్చిలో నాయకులు



జఫర్‌గఢ్: తమ్మడపల్లి (ఐ)లో దుప్పట్ల పంపిణీ..



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రార్థనలో కుటుంబ సభ్యులతో మాజీ ఎమ్మెల్యే రాజయ్య



తరిగొప్పుల: ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు



నర్మెట: చీరల పంపిణీ..

పారదర్శకంగా ఎంపిక చేయాలి



మాట్లాడుతున్న కనకారెడ్డి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభల్లోనే పారదర్శకంగా ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తిలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో నాయకుడు సోమ సత్యం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘణపూర్‌లో నిర్వహించనున్న పార్టీ జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలన్నారు. బహిరంగ మహాసభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు కానున్నారని తెలిపారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సోమన్న, సారయ్య, ఏదునూరి మదార్, జక్కుల సోమన్న పాల్గొన్నారు.

గోదావరి జలాలతో చెరువులు నింపాలి

లింగాలఘణపురం: మండలంలోని చెరువులన్నీ గోదావరి జలాలతో నింపాలని సీపీఎం మండల కార్యదర్శి కరుణాకర్ డిమాండ్ చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగే సీపీఎం మూడో జిల్లా మహాసభల పోస్టర్‌ను బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కరుణాకర్ మాట్లాడుతూ యాసంగిలో రైతులకు పంటలు పండే విధంగా గోదావరి జలాలతో నింపాలని, అదేవిధంగా ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, రేషన్‌కార్డులు, పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు శంకరయ్య, దేవదానం, ఉప్పలయ్య, శ్రీనువాసు, సమ్మయ్య, సుల్తానాబేగం, కళమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మహాసభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నర్సింగాపురంలో రూ.2.80కోట్లతో నిర్మించనున్న చెక్‌డ్యాం, మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. త్వరితగతిన నిర్మాణ పనులను అధికారులు పూర్తి చేయించాలని, ఇందుకు రైతులు కూడా సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, రమేష్, అమరేందర్‌రెడ్డి, రవిందర్, రంగయ్య, శ్రీను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి కోసమే సత్యనారాయణ వ్రతం

పాలకుర్తి టౌన్: నియోజవర్గ ప్రజలు శాంతి, సౌభాగ్యంతో ఉండాలని, ప్రజల శ్రేయస్సు కోసం సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించినట్లు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కుటుంబసభ్యులు హనుమండ్ల రాజేందర్‌రెడ్డి, రాజా రామ్మోహన్‌రెడ్డి, తొర్రూరు మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్, జాటోతు నెహూ నాయక్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు వ్రతంలో పాల్గొన్నారు.



చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

ప్రత్యేక పూజలు

సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి కుటుంబ సభ్యులతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అయ్యప్ప ఆలయంలో పడిపూజ

జనగామ: జిల్లా కేంద్రం బాణాపురంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నేడు (గురువారం) మండలపూజ మహోత్సవం పురస్కరించుకుని పడిపూజ నిర్వహించనున్నారు. ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచార్యులు ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం 5 గంటలకు గణపతి హోమం, 6.45 గంటలకు స్వామికి అష్టాదశ అభిషేకం, అష్టోత్తర కలశాభిషేకం, 11.15కు పంభారట్టు సహస్ర పుష్పార్చన, మధ్యాహ్నం 12.30 గంటలకు మహానివేదన, మంత్రపుష్పం, స్వాములకు అన్న ప్రసాద వితన చేయనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు పడిపూజ ప్రారంభించనుండగా, రాత్రి 10 గంటలకు పడి హారతి అనంతరం అయ్యప్పలు, భక్తులకు అల్పాహారం, తీర్థ ప్రసాదాలను అందజేయనున్నారు.



బాణాపురం అయ్యప్పస్వామి

అటల్ బిహారీ వాజ్‌పేయికి ఘన నివాళి

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించాయి. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ విలువలతో కూడిన పాలనను అందించి ప్రతిపక్షాల మన్ననలు పొందిన గొప్పనాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



లింగాలఘణపురం: వాజ్‌పేయి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



చిల్పూరు: నివాళులర్పిస్తున్న నాయకులు



రఘునాథపల్లిలో..



బచ్చన్నపేటలో..



నర్మెట: నివాళులర్పిస్తున్న నాయకులు



తరిగొప్పులలో..



జనగామ రూరల్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

మహాసభను విజయవంతం చేయండి

- ఎంఈఓ ఐలయ్య

నర్మెట: టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను విజయవంతం చేయాలని ఎంఈఓ ఐలయ్య అన్నారు. నల్గొండలో ఈనెల 28న నిర్వహించనున్న సభల సందర్భంగా హన్మంతాపూర్ ఉన్నత పాఠశాలలో సంఘం నాయకులతో కలసి బుధవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. సమావేశపు మొదటి రోజు ఆన్ డ్యూటీ సౌకర్యం కలదని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రఘునాథపల్లి ఎంఈఓ రఘునందన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆగయ్య, ఉపాధ్యక్షుడు పొట్టబత్తిని భాస్కర్, కీర్తి రమేష్, కొత్తపల్లి రమేశ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు